తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
27డిసెంబర్ 2025
పేజీలు : 10

### సంగారెడ్డి మున్సిపాలిటీకి మిషన్ భగీరథ

# నీరు విడుదల చేయాలి

- టీజీ ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్, నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతి
- అధికారులతో సమీక్ష



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 26 (జనం సాక్షి)**
సంగారెడ్డి మున్సిపాలిటీకి సరిపడినంత మిషన్ భగీరథ నీరు విడుదల చేయాలని టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్, నిర్మల జగ్గా రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆధ్వర్యం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, జిల్లా పాలనాధికారితో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం రాజంపేట పంప్ హౌజ్ నుండి వెలుగు ఆఫీస్ పంప్ హౌజ్‌కు ఇంటర్ కనెక్టివిటీ లైన్‌ను పునరుద్ధరించాలని కలెక్టర్ కు వినతి అందజేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించి సంగారెడ్డి మున్సిపాలిటీకి ప్రతీరోజు 8.5 ఎం.ఎల్.డి నీటిని కేటాయించాలని జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా సంగారెడ్డి పట్టణ పరిధి లో మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో సరఫరా జరగడం లేదని కూన సంతోష్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నుండి 9 ఎం.ఎల్.డి నీటి సరఫరా అగ్రిమెంట్ ఉండగా గత కొద్ది నెలల నుండి కేవలం 7 ఎం.ఎల్.డి మాత్రమే సరఫరా అవుతుందని కలెక్టర్ కు వివరించారు. దీనితో సంగారెడ్డి న్యూ టౌన్‌కు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతు న్నాయని వివరించారు. ఈ విషయమై మిషన్ భగీరథ అధికారులు వివరణ ఇస్తూ సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీరు సరఫరా చేసే 9 పంపులలో ప్రస్తుతం ఏడు పంపులు నడుస్తున్నాయని, త్వరలో ఎనిమిదో పంప్ అందుబాటులోకి వస్తుందని అప్పుడు సరఫరాకు ఇబ్బందులు ఉండవని వివరిం చారు. క్రమం తప్పకుండా సంగారెడ్డి పట్టణా నికి 8.5 ఎం.ఎల్.డి నీటి సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ నీటి సరఫరాకు అదనంగా రాజంపేట్ పంప్ హౌజ్ నుండి ఈ కార్యక్రమంలో కూన సంతోష్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో జిల్లా కలెక్టర్ తనిఖీ



**టేక్మాల్, డిసెంబర్ 26 (జనం సాక్షి)**
వైద్యులు అందుబాటులో ఉండి సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. టేక్మాల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, , ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అదనపు కలెక్టర్ బదిలీ



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 26 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ బదిలీ అయ్యారు. ఆయన స్వల్ప కాలంలోనే మంచి పేరు తెచ్చుకు న్నరు. నారాయణపేట మున్సిపల్ ఇంఛార్జిగా ఉం టూ పాలనను గాడిలో పెట్టారు. ఆయన ను రాష్ట్ర ప్రభు త్వం జిఎచ్ఎం సి.మల్కాజి గిరి జోనల్ ఇంఛార్జిగా పోస్టింగ్ ఇచ్చింది.



# ప్రజాభద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ

**2025 వార్షిక నివేదిక ఆవిష్కరణ**

**నేరాల నియంత్రణ, ఎన్నికల భద్రత, మహిళలు బాలికల రక్షణలో జిల్లా పోలీసుల సమర్ధ పనితీరు**

**రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై కఠిన చర్యలు ప్రజలకు చేరువైన పోలీసింగ్‌తో విశ్వాసం**

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 26(జనం సాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి శుక్రవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కానారేన్స్ హాల్‌లో పోలీస్ శాఖకు సంబంధించిన 2025 సంవత్సరపు వార్షిక నివేదికను పత్రికా సమావేశం ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, మహిళలు-బాలికల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణలో సాధించిన ముఖ్యమైన విజయాలను వివరించారు. ఈ సంవత్సరం జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రోజువారీ విధులతో పాటు ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ప్రజలకు నిరంతర సేవలు అందించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా జిల్లా వ్యాప్తంగా కఠిన భద్రతా చర్యలు చేపట్టి ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించారు. ఎన్నికల తనిఖీల్లో రూ.11,08,250 నగదు, 1050.23 లీటర్ల మద్యం (విలువ రూ.6,93,858) స్వాధీనం చేసుకోగా, రూ.7,200 విలువగల ఉచితాల పంపిణీ సామగ్రి పట్టుబడింది. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 9 కేసులు నమోదు చేసి, మిగతా 6లో..



## ఉప సర్పంచ్ మధుగని బాలపీర్‌ను సన్మానించిన మంత్రి జూపల్లి

**వీపనగండ్ల,డిసెంబర్ 26(జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో జరిగిన టువంటి మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 5 వార్డ్ నెంబర్ గా గెలిచి ఉపసర్పంచ్ పదవి పొందిన బాలపీర్‌ను మంత్రి జూపల్లి కృష్ణా రావు హైదరాబాదులో తన నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జూపాలకృష్ణ రావు మాట్లాడుతూ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి దోహదపడాలని సూచనలు ఇచ్చారు. గ్రామ ప్రజలకు అన్నివేళల అందు బాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తూ గ్రామంలో వీధి దీపాలు, మంచినీళ్ల సమస్య లేకుండా మిగతా 7లో..

# అటల్ జీ ఆశయ సాధనే యువకులకు దిశానిర్దేశం



**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్తారు**

**భరత్ ప్రసాద్ అహంకార పూరిత నాయకులకు కాలం చెల్లింది**

**గువ్వల బాలరాజ్**

**వనపర్తి, బ్యూరో డిసెంబర్ 26 జనంసాక్షి**
భారతదేశానికి సూర్తిగా నిలిచిన వ్యక్తి, అటల్ బిహారీ వాజ్పేయి అని, అటల్ జీ ఆశయ సాధనే యువకులకు దిశ నిర్దేశమని,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మి కృష్ణ గార్డెన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



## గొర్రెలకు నట్టల మందుల పంపిణీ

**ఊర్కొండ డిసెంబర్ 26, (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా రాంరెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఒర్సు అలివేల ఆంజనేయులు ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టాల మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యాధి సోకకముందే నివారణ కొరకు ముందస్తుగా నటల ముందును అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు బాలు ,అఖిల భారత యాదవ మహా సభ మండల ప్రెసిడెంట్ గోవిందు శ్రీనివాస్ యాదవ్ ,ఉప సర్పంచ్ శ్రీశైలం ,వార్డు సభ్యులు శివనందు యాదవ్ ,అంజయ్య , కృష్ణయ్య గౌడ్, వెంకటయ్య యాదవ్ ,ఆనందు, జగన్ , కృష్ణయ్య ,ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎర్రజెండా



**మక్తల్, డిసెంబర్ 26 (జనంసాక్షి)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలతో పోరాటాలతో ప్రజా సమస్యల కొరకు నిరంతరం పోరాడుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి టీ నర్సింలు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి టి నర్సింలు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రాకముందు ఎన్నో పోరాటలతో త్యాగాలతో బ్రిటిష్ వాళ్లకు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది అమరులైనారు. సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న మొట్టమొదటి సారిగా కాన్పూర్లో జెండావిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. వందేళ్లు పోరాట చరిత్ర కలిగినటువంటి కమ్యూనిస్టు పార్టీ జయపజయాలని ఎదురుచూసి నేటికీ పేదల పక్షాన నిలబడి దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల సహకార దర్శి శివప్ప, సరోజమ్మ, నారాయణమ్మ, మణెమ్మ, నర్సమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కలిసి పనిచేయండి

**బిబిఆర్ ఎస్ నేత దేవరీ మల్లప్ప**

**కృష్ణ, డిసెంబర్ 26 (జనం సాక్షి):** గ్రామాభివృద్ధికి పార్టీ రహితంగా అందరూ కలిసి పని చేయాలని బిఆర్ఎస్ నేత మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప అన్నారు. శుక్రవారం మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండలం కున్సి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మ్యాకల్ సురేష్‌తో పాటు పార్టీలకు అతీతంగా వార్డ్ మెంబర్ లను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత,మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పనిచేసే కున్సి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యేలు



**సదాశివపేట డిసెంబర్ 26(జనం సాక్షి)**
సదాశివపేటలో శుక్రవారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సదాశివపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి కుమారుడు కన్నె స్వామి వెంకట్ సాయి రెడ్డి ఆధ్వర్యంలో కేశవ గురుస్వామి, గురు స్వాములు చింతా గోపాల్, గోనే శంకర్, సుధాకర్ గౌడ్, నాయుడు, సోము స్వాముల సమక్షంలో అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణంతో దేవాలయం మారుమోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలు ఆలపించారు. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్‌లు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలపై అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు ఉండాలన్నారు. స్వామివారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యేలు కోరారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, శివరాజ్ పాటిల్, చింతా సాయినాథ్, మాజీ ఎంపీటీసీ కొండల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ

**గుండుమాల్ డిసెంబర్ 26 (జనం సాక్షి)**
గుండుమాల్ మండలము బోగారం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ సాయప్ప, వార్డ్ సభ్యులు మరియు గ్రామ బుక్ కీపర్ బగ్గయ్య గ్రామ మహిళా సంఘాలలో ఉన్న మహిళలకు గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర చీరల పంపిణీ చేశారు.

## నేరడగం నుండి కర్ణాటక రోడ్డు పనులు ప్రారంభం

**మాగనూర్ డిసెంబర్ 26 (జనంసాక్షి)**
మాగనూర్ మండలం నేరేడగం గ్రామం నుండి కర్ణాటక వెళ్లే రహదారి మట్టి పనులు శుక్రవారం గ్రామ సర్పంచ్ దాసరి వెంకటమ్మ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎమ్మెల్యే నిధుల ద్వారా రోడ్డు పనులు ప్రారంబించారు. ఈ రోడ్డు మొత్తం గుంతల మయం కావడం ద్వారా కనీసం నెరడగం మీదుగా బస్సు సౌకర్యం లేక బస్సు ఉజ్జల్లి నేరడగం దొడ్డి గ్రామాల నుంచి పాఠశాలకు కళాశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని గుర్తించారు. అలాగే కర్ణాటక నుంచి వచ్చే ప్రయాణికులకు చాలా ఇబ్బంది గురవుతున్నారు. నేరడగం గ్రామ రైతులు పంట కాలంలో పండించిన దానం తీసుకురావాలన్న ఎరువులు పొలాలకు తీసుకపోవాలన్న రైతులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావిరాజ వార్డు సభ్యులు ప్రకాష్ ఉత్కూర్ అశోక్ కుమార్ గుడిసె నర్సింహా, వాకిటి వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## దేశభక్తి గురించి మాట్లాడే హక్కు సిపిఐకి ఉంది : రమేష్

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 26 జనంసాక్షి**
దేశభక్తి గురించి మాట్లాడే హక్కు, అధికారం సిపిఐ కే ఉందని, బిజెపికి లేదని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. శుక్రవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో సిపిఐ 101 వ ఆవిర్భావదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆఫీస్ ఆవరణలో అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ ఆవిష్కరించారు. సిపిఐ స్వాతంత్ర పోరాటయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఏ ఐపిఎస్ఓ జిల్లా సమన్వయకర్త శివ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించింది అన్నారు. దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొనటమే కాక సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపు ఇచ్చిన తొలి పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. అదే సమయంలో ఆవిర్భవించిన జనసంఘ ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర సమరంలో పోరాడకపోగా బ్రిటిషర్లకు లొంగిపోయిందన్నారు. సంపూర్ణ స్వతంత్రం కోసం పోరాడిన సిపిఐ దేశభక్తి గొప్పదన్నారు. దేశభక్తి గురించి మాట్లాడే హక్కు సిపిఐకి మాత్రమే ఉందన్నారు. బ్రిటిష్టర్లకు లొంగిపోయి స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన ఆర్ఎస్ఎస్ జన సంఘంకు లేదన్నారు. కార్మిక కర్షక పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం వందేళ్లుగా అలుపెరుగని పోరాటం సాగించి ఎన్నో చట్టాలను సాధించిందన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా శ్రమజీవుల ఉన్నతే ధ్యేయంగా పోరాడుతోందన్నారు. పేద ప్రజల గొంతుకగా చట్టసభల్లో బయట పోరాటాలు చేస్తుందన్నారు. ఇల్లు ఇండ్ల స్థలాలు రుణమాఫీ దున్నే వాడికి భూమి



పేదలకు రేషన్ కార్డులు పింఛన్లు ఇప్పించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొడుతుంది అన్నారు. కోట్లాదిమంది నిరుపేదల ప్రయోజనాలను విస్మరించి సంపన్ను లకు సంపద పెంచే పనిలో బిజెపి తరిస్తోందని ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. 45 శాతం మందికి రెండు లక్షల రుణమాఫీ కాలేదని చాలామంది పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వలేదని రైతులకు క్వింటాలకు రూ. 500 బోనస్ చెల్లించలేదన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని ప్రజలు కార్యకర్తలు నేతలు సిద్ధం కావాలన్నారు. పోరాటాలకు సిపిఐ అండగా ఉంటుందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ఐప్సో జిల్లా సమన్వయకర్త శివ మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ భారత జాతీయ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష,శ్రీదేవి,సంస్థిత, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ నాయకులు శాంతన్న వెంకటేశ్వర్లు రాములు బాలయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

# మదాసి కురువలు రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలి



నడిగడ్డ హక్కుల పోరాట కమిటీ అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్

**మక్తల్, డిసెంబర్ 26 (జనంసాక్షి)**
మదాసి కురువ సంఘ సభ్యులు రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. మఖ్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన మదాసి కురువ నూతన సర్పంచులు ,ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అందరికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్‌తో పాటు ముఖ్య నేతలు మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో ఏడుగురు సర్పంచులు, 15 మంది వరకు ఉపసర్పంచులు, 60కి పైగా వార్డ్ మెంబర్లు మొత్తంగా 80 మంది వరకు మాదాసి కురువ సంఘం నుంచి గెలుపొందారని అన్నారు.

మదాసి కురువలు ఆర్థికంగా విద్యాపరంగా ఎందులోనూ తీసిపోరని, రాబోయే రోజుల్లో అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ ,జడ్పిటిసి, సింగిల్ విండో, మున్సిపల్ వార్డు మెంబర్లుగా గెలిచి రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ డైరెక్టర్, నారాయణపేట జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు తంగిడి నాగరాజు, మాజీ జెడ్పిటిసి, జిల్లా మదాసి కురువ సంఘం అధ్యక్షులు వేంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు సార్, మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులాపూర్ అంజప్ప, నారాయణపేట నియోజకవర్గ అధ్యక్షులు హనుమంతు, మక్తల్ మండల అధ్యక్షులు కురువ లింగం, మాగనూరు మండల అధ్యక్షులు యుగంధర్, కృష్ణ మండల అధ్యక్షులు మహాలింగ, ఉట్కూరు మండల అధ్యక్షులు పొర్ల లింగప్ప, కుల పెద్దలు బూత్పూర్ హనుమంతు, ముసలాయపల్లి రాజు, గజలప్ప, హిందూపూర్ శంకర్, సంఘం సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో నీటి కష్టాలు

**- విద్యార్థుల భద్రతపై ఆందోళన - వెంటనే చర్యలు తీసుకోవాలి**

**- పొన్నబోయిన శ్రీనివాస్**

**హుస్నాబాద్ డిసెంబర్ 26 జనం సాక్షి:** హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డ గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలుర వసతి గృహంలో కనీస నీటి సౌకర్యం, బాత్రూమ్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. హాస్టల్‌లో నీరు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు వసతి గృహం పక్కన ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి ఆరుబయట స్నానాలు చేసి తిరిగి హాస్టల్‌కు వస్తుండటం జాతరను తలపిస్తున్న దృశ్యాన్ని సృష్టిస్తోంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిన్న వయస్సు పిల్లలు హాస్టల్ బయటకు వెళ్లి స్నానాలు చేయాల్సి రావడం వారి భద్రతకు తీవ్ర ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం, స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి హాస్టల్‌లో బోర్లు వేయించి, బాత్రూమ్‌లు నిర్మించి, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, తద్వారా విద్యార్థులు బయటకు వెళ్లకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని లిలిపొన్నబోయిన శ్రీనివాస్‌లిలి డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, భద్రత దృష్ట్యా ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.



## పార్టీలకు అతీతంగా జాజాపూర్ ప్రగతి



**– సన్మాన సభలో సర్పంచ్ సంగీత రాములు**

**నారాయణపేట డిసెంబర్ 26 (జనం సాక్షి) :**
అందరి సహకారంతో పార్టీలకు అతీతంగా జాజాపూర్ గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని నారాయణపేట మండలం జా జాపూర్ సర్పంచ్ కాత్రే సంగీత రాములుఅన్నారు. శుక్రవారం గ్రామంలోని 9వ వార్డులో సర్పంచ్ సంగీత,ఉప సర్పంచ్ లక్ష్మన్,వార్డు సభ్యులు జి.శ్రీధర్ రెడ్డి పలువురు సభ్యులను ఘనంగా సన్మానించారు.అంతకు ముందు మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత మాట్లాడుతూ గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. 9 వార్డులో సిసి రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు వార్డుల్లో నెలకొన్నవిద్యుత్ సమస్యలు మొదటగా పరిష్కరించేం దుకు కృషి చేస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యతో పాటు మంచినీటి సమస్యను కూడా పరిష్కరి స్తామని తెలిపారు. ఈ సంద ర్భంగా తొమ్మిదవ వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వార్డు ప్రజల కోరిక మేరకు దేవాలయానికి మైక్ సెట్‌ను జాతర సమయంలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు ఆలుగడ్డ క్రాంతి కుమార్, మాజీ ఎంపిటిసి రంగాపూర్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ కిష్టప్ప బిజెపి గ్రామ అధ్యక్షులు గోవిందు గ్రామ నాయకులు రాములు మన్నె బాబు మొగులప్ప కనకప్ప శరత్ లక్ష్మీకాంత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో ఖేలో ఇండియా స్టేడియం

**రూ.30 కోట్లతో ఇండోర్ స్టేడియం,సింథటిక్ ట్రాక్**

**ఆధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మాణం**

**రూ. 20 కోట్ల రూపాయలతో పాటి వివేకానంద స్వామి స్టేడియం అభివృద్ధి**

**పటాన్చెరు మైత్రి మైదానం వేదికగా ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ అకాడమీ**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు డిసెంబర్ 26(జనం సాక్షి)**
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం డివిజన్ పరిధిలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడంతోపాటు క్రీడాకారులకు మెరుగైన వసతులతో కూడిన స్టేడియం అందించాలన్న సమున్నత లక్ష్యంతో 30 కోట్ల రూపాయలతో ఖేలో ఇండియా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి ప్రతిపాదనలు పంపినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శు క్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఖాసీం బేగ్, బొల్లారం డిప్యూటీ కమిషనర్ కిషన్ లతో స్టేడియం ఏర్పాటుపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం డివిజన్ పరిధిలో స్టేడియం ఏర్పాటు కోసం గతంలోనే ఐదున్నర ఎకరాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ స్థలంలోనే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఖేలో ఇండియా స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 9:30 కోట్ల రూపాయలతో సింథటిక్ ట్రాక్, 14 కోట్ల రూపాయలతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి శివారులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద స్టేడియాన్ని అభివృద్ధి పరిచేందుకు 20 కోట్ల రూపాయలు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అతి త్వరలో నిధులు మంజూరు కాబోతున్నాయని తెలిపారు.. స్టేడియం పరిధిలో 10 కోట్ల రూపాయలతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, మూడు కోట్ల 15 లక్షల రూపాయలతో స్విమ్మింగ్ పూల్, 6 కోట్ల 50 లక్షల రూపాయలతో సింథటిక్ ట్రాక్, 35 లక్షల రూపాయలతో బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా పటాన్చెరు మైత్రి మైదానంలో ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ మంజూరు అయిందని తెలిపారు. 20 సంవత్సరాల లోపు బాలురు, బాలికలు కబడ్డీ క్రీడలో శిక్షణ పొందవచ్చును తెలిపారు. చిన్న కేంద్రం ఏర్పాటుకు ఏడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. రాబోయే జనవరి నెలలో అకాడమీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు తన సొంత నిధులతో క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన నూతన సర్పంచ్

**కొత్తపల్లి డిసెంబర్26 (జనం సాక్షి)**
శుక్రవారం రోజు కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ చీరలను, గ్రామ మహిళ సంఘాలలోని మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జ్ఞానేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు నెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**- శ్రీ రామ మందిరం అయ్యప్ప సేవ సమితి**



**నాగల్గిద్ద డిసెంబర్ 26 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ రామ మందిరం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల తేదీ 28 ఆదివారం రోజున జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని శ్రీ రామ మందిర సన్ని ధాన అయ్యప్ప గురు స్వామి కోస్గికర్ శివానంద్ గురు స్వామి ఆధ్వర్యంలో జరగనుంది. ఈ కార్యక్రమంలో గురు స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవలో భాగంగా గత ఐదు సంవత్సరాల నుండి శ్రీ రామ మందిర అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఈ రక్తదాన శిబిరాన్ని యువతీ యువకులు ముందుకొచ్చి ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయగలరని కోరారు. మల్లు పటేల్ గురు స్వామి,మధుసూదన్ రెడ్డి గురుస్వామి, డి ఓం ప్రకాష్ గురు స్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి, దత్తు గురుస్వామి, రాచప్ప గురుస్వామి,సంగప్ప గురుస్వామి, వంశీ గురుస్వామి, నగేష్, మదన్ లాల్, సూర్య కిరణ్,నరేష్, గురు స్వాములు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు హ్యాపీ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందజేత

**కోహెడ డిసెంబర్ 26: ( జనం సాక్షి):** తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులను హ్యాపీ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో జెట్టిచంద్రయ్య-మూతవ్వ ఇద్దరూ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. చిన్నారుల దీనావస్థను గుర్తించిన హ్యాపీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రాజశేఖర్,వైస్ చైర్మన్ ద్యాగటి హరీష్ లు కలిసి రూ. 20 వేల తో పాటు బియ్యం,నిత్యావసర సరుకులు గ్రామస్తుల సమక్షంలో పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఆపద లో ఉన్న వారికి హ్యాపీ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమం లో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ ముల్కల హరీష్,పరివేద లక్ష్మణ్,ఎగుర్ల ఐలయ్య, ఎండ్రి రమేష్, మౌటం శ్రీనివాస్, చుంచు సుమన్, ద్యాగల శేఖర్, ఎరవెల్లి హరిదాస్, పులి మధు, ద్యాగల రాజమౌళి, జోగు చంద్రమౌళి, పిల్లి నర్సయ్య, బుర్ర రమేష్, పిల్లి ప్రకాష్, కత్తి రాజశేఖర్, తిప్పర వేణి భాస్కర్, తిప్పరవేణి చందు, చొప్పరి లచ్చయ్య, మౌటం నర్సయ్య, కొత్తూరి రాజమౌళి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ స్థలంలో నిర్మాణాలు చేపడితే ఆందోళన ఉధృతం

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

**- సీపీఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో**





**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 26 :** చేర్యాల నూతన బస్టాండ్ వద్ద ఇతర నిర్మాణాలు చేపడితే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 సంవత్సరాల క్రితం కొత్త బస్టాండు నిర్మాణం కోసం చేర్యాల పట్టణానికి చెందిన గుళ్ళపల్లి తిరుమల యాదగిరిరావు, కల్వకోట సురేందర్ రావు లు సుమారు వంద కోట్ల విలువచేసే రెండు ఎకరాల పట్టా భూమిని బస్టాండ్ కోసం భూదానం చేశారని గుర్తు చేశారు. బస్టాండ్ కు కేటాయించిన భూమిలో భవిష్యత్తులో ఫ్లాట్ ఫారం పెరిగే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పడితే బస్సు డిపో కూడా వచ్చే పరిస్థితులు ఉంటాయన్నారు. బస్టాండ్ ను సుందరీకరణ, అభివృద్ధి చేయాల్సింది పోయి అక్రమంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు కందకం తీసి నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేస్తున్నారని, వాటర్ ట్యాంక్ నిర్మాణం వల్ల స్థలం కుదించబడి బస్సులు తిరగకుండా ఇబ్బందులు ఏర్పడి భవిష్యత్తులో బస్టాండు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సిద్దిపేట డిపో మేనేజర్ లు స్పందించి వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేసి బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, వలబోజు నర్సింహా చారి, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, బూరుగు సత్తయ్యగౌడ్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి,ఎగుర్ల ఎల్లయ్య, నంగి సత్తయ్య, మనేపల్లి కిష్టయ్య, సుంకోజు వెన్నెల, మ్యాక యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తెలంగాణ తీసుకురాకపోతే రేవంత్ సీఎం అయ్యేవాడా ?

**- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**హుస్నాబాద్, డిసెంబర్ 26 జనం సాక్షి:**
నాడు చావు నోట్లో తల పెట్టి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉవ్వెత్తున పోరాడి తెలంగాణను సాధించిన మాజీ సీఎం కేసీఆర్ లేకపోతే ఈరోజు సీఎం కుర్చీలో రేవంత్ రెడ్డి కూర్చునేవాడా? అని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ ప్రశ్నించారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులను లక్ష్యంగా చేసుకొని ఇష్టానుసారంగా, నీచంగా మాట్లాడడం తీవ్రంగా ఖండనీయమన్నారు. కేవలం ఒక ప్రెస్ మీట్‌కే ఉలిక్కిపడుతున్న కాంగ్రెస్, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వస్తే తమ అడ్రస్ గల్లంతవుతుందన్న భయంతోనే దిగజారుడు భాషను ఉపయోగిస్తోందన్నారు. నక్కకు పులి రంగు వేస్తే పులి కాలేదని, రంగు పోయిన తర్వాత నక్క తన స్వభావం చూపినట్టే, రేవంత్ రెడ్డి కూడా సీఎం హోదా వచ్చినా తన బాష, ప్రవర్తన మార్చుకోలేకపోతున్నారని విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం అవసరం కానీ, నీచంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం అనుకోవాలా లేక లేబర్ అనుకోవాలా అర్థం కావడం లేదన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెస్ నేతలకు భయం పట్టుకుందని, అందుకే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిం చాలంటేనే రాష్ట్ర ప్రభుత్వం వణికిపోతోందన్నారు. అయితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ ప్రజా మద్దతుతో ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో జరగదని, హుస్నాబాద్‌ను వదిలి వెళ్లిపోతానని కాంగ్రెస్ నేతలు అపోహలు సృష్టిస్తున్నారని, తాను ఇదే గడ్డమీద ఉండి హుస్నాబాద్ ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృతంగా సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే జవాబు ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు, మండల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**హుస్నాబాద్, డిసెంబర్ 26 జనం సాక్షి :**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, వలస సుభాష్ చంద్రబోస్ యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ విలేకరుల సమావేశంలో ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి (జనవరి 23) పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘాలు, మహిళా సంఘాలకు రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డుల ప్రధాన ఉత్సవం హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. 30 సంవత్సరాల వయసు లోపు యువజన సంఘాలు, మహిళా సంఘాలకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవా రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన యువజన, మహిళా సంఘాలకు రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అవార్డులకు దరఖాస్తు చేసుకునే యువజన, మహిళా సంఘాలు వారు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగులు, మెరిట్ సర్టిఫికెట్లు దరఖాస్తుకు జత చేయాలని కోరారు. సామాజిక సేవా రంగాల్లో నైపుణ్యం కలిగిన సంఘాల ప్రతిభను ఆధారంగా తీసుకొని రాష్ట్రస్థాయిలో అవార్డులు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.
దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 15-01-2026 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు బయోడేటా, ఫోటో జతచేసి పోస్టు ద్వారా పంపించాలని సూచించారు.
**పంపించవలసిన చిరునామా:** వలస సుభాష్ చంద్రబోస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ, ఇంటి నెం. 2-92, గ్రామం: కూరెల్ల, మండలం: కోహెడ, జిల్లా: సిద్దిపేట, పిన్ కోడ్: 505473. సామాజిక సేవా రంగంలో ప్రతిభ కనబరిచిన యువజన సంఘాలు, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనమైన త్యాగాల చరిత్ర సిపిఐది : గడిపె మల్లేశ్

**హుస్నాబాద్ డిసెంబర్ 26 జనం సాక్షి:** దేశంలో ప్రజారాజ్యం స్థాపనకు పోరాటాలే ఏకైక మార్గమని సిద్దిపేట జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సహాయ కార్యదర్శి, మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. హుస్నాబాద్ మండల కేంద్రంలోని అనభేరి-సింగిరెడ్డి అమరుల భవన్ ఎదుట సిపిఐ 100వ వార్షికోత్సవం సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్‌లో ఆవిర్భవించి, దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం తీర్మానం చేసిన తొలి రాజకీయ పార్టీగా చరిత్ర సృష్టించిందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా సిపిఐ భూసంస్కరణలు, భాషాప్రాయుక్త రాష్ట్రాలు, సెక్యులర్ భారత్ కోసం పోరాటాలు చేసిందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ప్రజాహిత చట్టాల సాధనలో సిపిఐ పాత్ర ఉందన్నారు. ప్రస్తుతం కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక కోడులు, రైతు వ్యతిరేక చట్టాలు, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ ప్రజా పోరాటాలు నిర్వహిస్తోందని జాగీర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, రైతు సంఘం మండల ఉపాధ్యక్షురాలు జంగ విజయ, సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి, పిట్టల ప్రసాద్, మౌటం బాలయ్య, నీలం పాపిరెడ్డి, పుదరి రఘుపతి, శివరాత్రి మల్లయ్య, వంగోజు భాస్కరాచారి, ఇజ్జగిరి కిష్టయ్య, ఇంద్రాల మల్ల య్య, ఎండి అక్బర్, దొంతరవేని రాజవ్వ, జాగిరి లక్ష్మి, దుద్దేడ రాజయ్య, జాగిరి సాయి నవీన్, దొంతరవేని రజిత తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు, డ్రైనేజీలు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయాలి : బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి**






**హుస్నాబాద్ డిసెంబర్ 26 జనం సాక్షి:** హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలను ఆక్రమించి ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై మున్సిపల్ కమిషనర్ కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ హుస్నాబాద్ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై పోలీస్, మున్సిపల్ శాఖలు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయాలని ఆయన సూచించారు. హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్, రామవరం రోడ్, నాగారం రోడ్, అక్కలపేట రోడ్‌లలో రోడ్లు, డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దుకాణాల ముందు చిరు వ్యాపారుల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ, వారిని నిలబెట్టడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే మున్సిపల్, పోలీస్ శాఖల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వ్యాపార వర్గాల తీరు మారడం లేదని ఆరోపించారు. నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలంటూ మున్సిపల్ కమిషనర్, పోలీస్ శాఖలు రెండుసార్లు అవగాహన కల్పించి హెచ్చరించినా వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రని పేర్కొన్నారు. వ్యాపారుల వద్ద సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో హైవే రోడ్లపై వాహనాలు నిలిపి, భారీ వాహనాలు, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీని వల్ల పోలీసులు జరిమానాలు విధిస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. గతంలో రోడ్లపై పెట్టిన బోర్డులు, వస్తువులు తొలగించినా మళ్లీ పునరావృతం చేయడం ద్వారా వ్యాపారులు మున్సిపల్, పోలీస్ శాఖలను లెక్కచేయడం లేదని విమర్శించారు. అధికారులు బ్రతిమిలాడే ధోరణి అవలంబిస్తే వ్యాపారులు ఇలాగే వ్యవహరిస్తారని అన్నారు. వ్యాపారులకు రాజకీయ అండదండలున్నా యా? లేక అధికారులే భయపడుతున్నారా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ చిత్తశుద్ధితో నిబంధనలను ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి హెచ్చరించారు.

### మరో 9 గిన్నిస్ రికార్డులు లక్ష్యంగా..

# గీతం పూర్వ విద్యార్థిని శివాలి

**పటాన్చేరు డిసెంబర్ 26(జనంసాక్షి)** మరో తొమ్మిది గిన్నిస్ వర్డల్ రికార్డులతో చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో గీతం పూర్వ విద్యార్థిని 2016-20 శివాలి జోహ్రి శ్రీవాస్తవ ముందుకు సాగుతోంది. తన తల్లి కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి కళా ప్రదర్శనను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ రికార్డు ప్రయత్నాలలో భాగంగా, ఓరిగామి కుక్కలు 3,500, టోపీలు 1,600, ఎలుగుబంట్లు 2,500, పైన్ ఆకులు 3,900, ఎక్స్ కవేటర్లు 3,500, డాల్ఫిన్లు 2,500, పేపర్ సర్ఫ్ డిజైన్లు 3,100, క్విల్డ్ ఏంజెల్స్ 3,500, క్విల్డ్ బొమ్మలు 2,700 అతి పెద్ద ప్రదర్శనను గీతంలో ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలన్నింటికీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపి, పరిశీలన తరువాత వారు అధికారక ఫలితాలను వెల్లడిస్తారు. శివాలి జోహ్రి శ్రీవాస్తవ ఇప్పటికే 21 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తో పేపర్ ఆర్ట్ ప్రపంచంలో ఒక ప్రసిద్ధ పేరు సాధించి, భారతదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ వరల్డ్ రికార్డులను కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. ఆమె సాధించిన విజయాలలో వేలకొద్దీ చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఓరిగామి జంతువులు, వాహనాలు, పక్షులు, ఆకులు, అలంకాల రూపాల రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు ఉన్నాయి. ఇవి అసాధారణమైన ఖచ్చితత్వం, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. శివాలి గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించింది. ఇవి ఓరిగామి, క్విల్లింగ్ కళలో ఆమె అసాధారణ ప్రతిభ, పట్టుదలను ఎలుగెత్తి చాటుతున్నాయి. గీతం ఉన్నతాధి కారులు- హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, వివిధ విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు శివాలి ఈ కొత్త ప్రపంచ మైలురాళ్లను సాధించాలని అభిలషిస్తున్నారు.







# అభివృద్ధి బాటలో బానాపూర్ ఇందిరమ్మ చీరలు పంపిణీ

**సర్పంచ్ అనిల్ కుమార్**

**నాగల్గిద్ద డిసెంబర్ 26 (జనం సాక్షి)** బానాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యక్రమంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ చీరలు గ్రామ మహిళలకు సర్పంచ్ అనిల్ కుమార్ ఉప సర్పంచ్ మేకల శంకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సర్పంచ్,ఉప సర్పంచ్ మాట్లా డుతూ గ్రామంలోనీ మురికి నీటి సమస్య,రోడ్లసమస్య, వీధి దీపాలను అమర్చడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడతాము అని తెలిపారు. సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రమాణస్వీకారం చేసిన రెండో రోజు ఎస్సీ కాలనీలో బోరు వేసి నీటి సమస్యను తగ్గించామన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అర్హులు అందరికీ అందే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్కారి దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీకై నిరసన



**మెదక్, డిసెంబర్ 26 ( జనం సాక్షి):** నర్సాపూర్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలంటూ ఈనెల 27వ తారీఖున ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించ నున్నట్టు నరసాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయకుండా నిలిపివేసిన డబుల్ బెడ్రూంలను వెంటనే అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలనీ నిరసిస్తూ నర్సాపూర్ డబుల్ బెడ్ రూం వద్ద పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అర్హులైన నిరుపేదలందరూ బి ఆర్ ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బైక్ అదుపుతప్పి హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 26 :** విధి నిర్వహణలో భాగంగా సిద్దిపేట నుండి చేర్యాల పోలీస్ స్టేషన్ విధులకు హాజరవడానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న హెడ్ కానిస్టేబుల్ నరేందర్‌కు కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పొన్నమల్ల నరేందర్ శుక్రవారం సిద్దిపేట నుంచి చేర్యాల పోలీస్ స్టేషన్ కు బైక్ పై వస్తున్న క్రమంలో చేర్యాల పట్టణ శివారులోని గుర్జకుంట వాగు వద్ద ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. అక్కడ ఉన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో చేర్యాల పోలీసులు 108 అంబులెన్స్ లో చేర్యాల ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు.



## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు డిసెంబర్ 26 (జనంసాక్షి)**
ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆంధ్రా కాలనీకి చెందిన శివానంద గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం పటాన్చెరులోని తన కార్యాలయంలో శివానంద కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వెంకటేష్, శ్రీనివాస్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీవీఏన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మక్తల్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మఖ్తల్ పట్టణంలోని భారతి విద్యానికేతన్ పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకల లో భాగంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ప్రారంభించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. ప్రారంభ ఏడాది నుంచి పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని అందరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాల చరిత్రలో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపు కోవాలని ఆనందంగా ఉందని పాఠశాల ఛైర్మన్ బి. నాగిరెడ్డి తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల యాజమాన్యం, సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిబిఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ బి. కాంత రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బి. శ్రవణ్ కుమార్ రెడ్డి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్టీ అరవింద్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రెటరీ వి. శ్వేతా రెడ్డి, సిబ్బంది శైలజ, నరేందర్ సాయిరాం రెడ్డి, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన బిజ్వారం సర్పంచ్

**మల్దకల్ డిసెంబర్ 26 (జనంసాక్షి)**
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి,సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,సత్యారెడ్డి,సింగల్ విండోమాజీ ఛైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శతాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ఎర్రజెండా వైపు చూస్తున్న యావత్ ప్రపంచం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు**



**గద్వాల టౌన్ డిసెంబర్26 జనంసాక్షి**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం ముందు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పేరు కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై సీపీఐ జెండాను ఎగరవేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు డిసెంబర్ 26 కు పూర్తి చేసుకుంటున్నదని తెలిపారు.ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని,ఇది కొందరి ప్రయోజనాల కోసమే పుట్టి అంతరాలను సృష్టిస్తుందని దీనికి కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపు చూస్తున్న యావత్ ప్రపంచం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా,మండల,గ్రామ, పట్టణ హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ

458 మెమోలు జారీ చేసి, 640 మందిని బౌండ్ ఓవర్ చేశారు. 73 నాకాబందీ ఆపరేషన్లతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. నేర నియంత్రణలో భాగంగా 2024లో 5937 కేసులు నమోదుకాగా, 2025లో 5662 కేసులు మాత్రమే నమోదయ్యాయి, దీంతో నేరాల రేటు సుమారు 5 శాతం తగ్గింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు 2024లో 9252 కాగా, 2025లో 11775 దరఖాస్తులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకున్నారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, పోలీసు సురక్షా కళాబృందం మరియు భరోసా కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. “ప్రజాభద్రత పోలీసు బాధ్యత” అనే నినాదంతో గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. భరోసా కేంద్రంలో 168 కేసులు నమోదు కాగా, 119 కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించారు. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా 2025లో 1475 దరఖాస్తులు స్వీకరించి 220 కేసులు నమోదు చేశారు. మొత్తం రూ.2,18,17,758 నష్టం జరగగా, అందులో రూ.1,98,79,364 విలువైన మొత్తాన్ని బాధితులకు తిరిగి అందించారు. గత సంవత్సరం కంటే 125 కేసుల్లో ఎక్కువగా రికవరీ చేయడం విశేషం. సిఐఆర్ పోర్టల్ ద్వారా 1173 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించారు. ఆస్తి నేరాల రికవరీ 29.85% నుంచి 46.89%కు పెరిగింది. 2025లో 327 ఆస్తి నేర కేసులు నమోదు కాగా, 215 మందిని అరెస్టు చేసి రూ.99,83,318 విలువైన ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై 32 మందిని అరెస్టు చేసి 11.850 కిలోల గంజాయి, 22 కిలోల ఆల్పరాజోలం (విలువ రూ.15,23,125) స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా ఈ సంవత్సరం 1059 మంది బాలురు, 17 మంది బాలికలను బాల కార్మికులుగా ఉన్న స్థితి నుంచి విముక్తి చేసి



కుటుంబాలకు అప్పగించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఈ సంవత్సరం1608 ఎఫ్ఐఆర్ కేసులు.


**2739 డిడి అండ్ మోటారు వాహన చట్టం కేసులు**
సహా మొత్తం 10,431 కేసులు పరిష్కరించబడ్డాయి. జిల్లాలో ప్రతిరోజూ విధులతో పాటు ఇతర రంగాల్లోనూ జిల్లా పోలీస్ శాఖ ప్రతిభను చాటుకుంది. 2025 మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ఆసియా ఖండానికి చెందిన 22 మంది సుందరీమణుల పిల్లలమర్రి సందర్శనను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు. అలాగే జిల్లా మహిళా ఏఎస్ఐ వనజా రెడ్డి జాతీయ స్థాయి యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించగా, మహిళా కానిస్టేబుల్ రాధిక 74వ ఆల్ ఇండియా పోలీస్ క్లస్టర్ గేమ్స్‌లో ఆర్మ్ రెజ్లింగ్‌లో పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఇకపై కూడా ప్రజల భద్రత, మహిళల రక్షణ, బాలల సంక్షేమం, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## నేడు లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా

**నారాయణపేట డిసెంబర్ 26(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ, లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా ఈనెల 27 నిర్వహించ నున్నట్లు నారాయణపేట జిల్లా ఆహార తనిఖీ అధికారి వి. మౌనిక తెలిపారు. ఈ మేళా నారాయణపేట జిల్లా,సింగారం చౌరస్తా, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నందు, ఉదయం 11.00 గంటల నుంచి నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిం చబడుతోందనీ తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కొరకు మొబైల్ నంబర్ 7702718878 సంప్రదించాలని కోరారు.

# అటల్ జీ ఆశయ సాధనే యువకులకు దిశానిర్దేశం




నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను పార్టీ ముఖ్య నేతలు ఘనంగా సన్మానించారు.

**అటల్ జీ మార్గం దేశానికి గర్వకారణం**
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్ మాట్లాడుతూ.. భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకున్నారు. “సర్వ శిక్షా అభియాన్” ద్వారా విద్యా విప్లవాన్ని, గ్రామీణ సడక్ యోజన ద్వారా మౌలిక వసతులను కల్పించిన మహనీయుడు అటల్ జీ అని కొనియాడారు. ఆయన నిబద్ధత, నిజాయితీ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని విమర్శించారు.

**ఓట్ల చోరీపై విమర్శలు**
ముఖ్య వక్తగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. దేశంలో మొదటి ఓటు చోరీకి పాల్పడింది సోనియా గాంధీ అని విమర్శించారు.

ఏళ్ల తరబడి నకిలీ ఓటర్లతో కాంగ్రెస్ అక్రమ పాలన సాగించిందని, ప్రస్తుతం ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ (సర్వే) ద్వారా నకిలీ ఓట్లు ఓట్లు తొలగించి వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు.

**స్థానిక రాజకీయాలపై హెచ్చరిక**
అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మాట్లాడుతూ.. వనపర్తిలో కొందరు నేతలు తామే కేసీఆర్ అని భ్రమపడుతున్నారని, ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అహంకారంతో వ్యవహరించే నాయకులను ఉమ్మడి పాలమూరు జిల్లాలో భూస్థాపితం చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకట్రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్నూరు రవీందర్, మెంటం పల్లి పురుషోత్తం, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కల్పన, రామన్ గౌడ్, కేతూరి బుడ్డన్న, బండారు కుమారస్వామి, ఆగపోకు కుమార్, గజరాజుల తిరుమలేష్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

**- ఆసక్తి గలవారు పదవులకు దరఖాస్తులు చేసుకోండి : డీసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 26(జనం సాక్షి):** జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పదవుల్లో అవకాశం లభిస్తుందన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా కార్పొరేటర్‌గా నిలబడాలనుకునేవారు జిల్లా పదవులకు దరఖాస్తు చేసుకోవద్దని నా అభిప్రాయం అని అన్నారు. ఒకవేళ భవిష్యత్తులో కార్పొరేటర్ గా, పదవిపరంగా కూడా పనిచేస్తామనుకంటే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. జిల్లా పరిశీలకులు గంజి భాస్కర్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పదవులు లభిస్తాయని అన్నారు. పార్టీ పరంగా జిల్లాలో డిసిసి అధ్యక్షుడిదే తుది నిర్ణయమని అన్నారు. పార్టీ లైన్ దాటి, క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడితే ఎవరైనా సరే వేటు తప్పదని అన్నారు. జిల్లాలోని ప్రతి బ్లాక్ కు ఒక జిల్లా ఉపాధ్యక్ష పదవి, బ్లాక్‌కు రెండు జిల్లా ప్రధాన కార్యదర్శి,లు, ప్రతి మండలానికి ఒక కార్యదర్శి పదవి, జిల్లా కోశాధికారి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక అధికార ప్రతినిధి, అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ లో జనాభా ఆధారంగా ప్రతి 10 డివిజన్ లకు ఒక ప్రధాన కార్యదర్శి, ఐదు డివిజన్లకు ఒక కార్యదర్శి పదవులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 29వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయా లని ఆయన కోరారు. ఈనెల 31 లేదా వచ్చేనెల మొదటి వారంలో జిల్లా పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, అమరేందర్ రాజు, వసంత, రాఘవేందర్ రాజు, బెక్కరి మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## మల్దకల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తూమ్ కృష్ణారెడ్డి

**మల్దకల్ డిసెంబర్ 26 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల. కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన నూతన గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డిని మల్దకల్ మండలం సర్పంచుల సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నుకొని, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు అమరవాయి గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆశీస్సులతో మల్దకల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతోటి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్,కేటీ దొడ్డి మండలమాజీ జడ్పీటీసి రాజశేఖర్,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ మధుగని బాలపీర్‌ను సన్మానించిన మంత్రి జూపల్లి

చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీలర్ల మండల అధ్యక్షుడు బస్వారాజ్ గౌడ్, కానమౌని బాలపీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని మహిళా మృతి





**రాజాపూర్, డిసెంబర్ 26(జనంసాక్షి) :** మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామ జాతీయ రహదారి ముఖ్య కూడలిలో శుక్రవారం రోజున ఉదయం ఎరుకలి మల్లమ్మ ముబైల్ రిచార్జి కోసం వచ్చి, కంటేనైర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడటంతో 108 అంబు లెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించంగా చికిత్స పొందుతూ మధ్యహ్నాం సమయంలో మృతి చెందిందని, సోదరుడు బాలస్వామి తెలిపాడు.

## జోగుళాంబ గద్వాల పోలీస్ నేరాల తగ్గుదల, వేగవంతమైన దర్యాప్తు, ప్రజాభద్రతే లక్ష్యం

**- జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ వార్షిక నివేదిక-2025 విడుదల**
**- జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 26 (జనం సాక్షి)**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో 2025 సంవత్స రానికి సంబంధించిన జిల్లా పోలీస్ శాఖ వార్షిక నివేదికను విలేఖరుల సమావేశం ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ,మహిళలు బాలికల భద్రత,రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణలో సాధించిన ముఖ్యమైన విజయాలను వివరించారు. 2025 సంవత్సరంలో జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రోజువారీ విధులతో పాటు ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ప్రజలకు నిరంతర సేవలు అందించారని ఎస్పీ తెలిపారు. 2025లో గవర్నర్,మంత్రుల పర్యటనలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ విభాగం 2025లో జిల్లాలో సంచలనం సృష్టించిన పలు హత్య కేసులను సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో అత్యంత వేగంగా ఛేదించింది. గద్వాల టౌన్,శాంతినగర్, ధరూర్ పరిధిలో జరిగిన హత్యలను ప్రమాదాలుగా చూపే ప్రయత్నాలను భగ్నం చేసి నిందితులను అరెస్ట్ చేసి నగదు, వాహనాలు స్వాధీనం చేసుకుంది.అలాగే శాంతినగర్ పరిధిలో అప్పు పేరుతో హైదరాబాద్‌కు పిలిపించి కిడ్నాప్ చేసిన కేసును కేవలం 8 గంటల్లోనే ఛేదించి బాధితుడిని సురక్షితంగా కాపాడింది. గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగా జిల్లా వ్యాప్తంగా కఠిన భద్రతా చర్యలు చేపట్టి ఎన్నికలను ప్రశా ంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని చెప్పారు.ఎన్నికల తనిఖీల్లో రెండు నగదు స్వాధీనం కేసులు నమోదు చేసి రూ.3,50,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా మొత్తం 88 కేసులు నమోదు చేయగా, అందులో 84 ఎక్సైజ్ కేసులుగా ఉండి 1,172.084 లీటర్ల మద్యం విలువ రూ.9,26,808తో పాటు 50 కాటన్ల ఆయిల్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 3 కేసులు నమోదు చేసి,174 మెమోలు జారీ చేసి,303 మందిని బౌండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. నాకాబందీ ఆపరేషన్లతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యా యని తెలిపారు. ఇకపై కూడా ప్రజల భద్రత,మహిళల రక్షణ, బాలల సంక్షేమం,రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా జోగుళాంబ గద్వాల జిల్లా పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తారని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి కె.శంకర్, డి.ఎస్.పి. మొగులయ్య పాల్గొన్నారు.




# క్షమాపణ చెప్పిన తర్వాతే పాలమూరులో సభ పెట్టాలి

**పాలమూరు ప్రాజెక్టుపై కేసీఆర్‌కు అనిరుధ్ రెడ్డి డిమాండ్**

**జడ్చర్ల, డిసెంబర్ 26 (జనంసాక్షి):**
పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుపై మెసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉదండాపూర్ నిర్వాసితులకు క్షమాపణ చెప్పిన తర్వాతనే పాలమూరులో సభ పెట్టాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. పాలమూరు ప్రాజెక్టుపై ఆందోళనలు చేస్తామని, భారీ బహిరంగ సభను కూడా నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన అనిరుధ్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టు ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులు అప్పట్లో సీఎంగా ఉన్న కేసీఆర్ ను కలవబోతే వారిని కలవకపోగా ఎందుకు అరెస్టు చేయించి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో పెట్టించారనీ ప్రశ్నించారు. కేసీఆర్ తాను కుర్చీ వేసుకొని కూర్చొని ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చి, ప్రాజెక్టును గాలికొదిలేశారని విమర్శించారు. గతంలో నార్లాపూర్ కు వెళ్లి పాలమూరు,



రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిపోయిందని ప్రకటించిన కేసీఆర్ ఇప్పుడు ప్రాజెక్టులో 70శాతమే పూర్తయిందని, మరో 30 శాతం పనులు కాలేదని ఇప్పుడు మాట ఎందుకు మార్చారని నిలదీశారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక టీఎంసీ నీటి నిల్వను పెంచుకోవడానికి 32 వేల కోట్ల రుపాయలను కేసీఆర్ కేటాయించారని గుర్తు చేశారు. కేసీఆర్ కు పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుపై నిజంగా ప్రేమ ఉంటే కాళేశ్వరానికి అదనపు టీఎంసీ కోసం ఇచ్చిన 32 వేల కోట్ల రుపాయలు ఉదండాపూర్ రిజర్వాయర్ కు, పాలమూరు ప్రాజెక్టుకు ఇచ్చి ఉంటే పాలమూరు ప్రాజెక్టు పూర్తయి ఉండేది కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అవలంభించిన ద్వంద విధానం కారణంగా పాలమూరు ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. అందుకే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై మాట్లాడడానికి కేసీఆర్ పాలమూరు కు రావడానికి ముందే ఉదండాపూర్ నిర్వాసితులకు క్షమాపణ చెప్పాలని అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా వారిని రోడ్డు మీదికి తెచ్చిన ఘనత బీఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నిర్వాసితులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని దశలవారీగా చెల్లించడంతో పాటుగా పరిహారం మొత్తాన్ని అదనంగా రూ.145 కోట్లకు పెంచారని వెల్లడించారు. ముందుగా నూతనంగా ఎన్నికైన స్వతంత్ర సర్పంచులు, ఇతర పార్టీల సర్పంచులు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరికలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, గ్రామాభివ ృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# మానవుని జీవన మార్గం భగవద్గీత

## పీఠాధిపతుల సూచన



**నారాయణపేట డిసెంబర్ 26 (జనం సాక్షి):** మానవుని జీవనానికి భగవద్గీత మార్గం చూపెదని పక్షిమట విరక్త మఠం నేరాడుగాం పీఠాధిపతి సిద్ధ పంచమ లింగస్వామి,నారాయణపేట శక్తి పీఠం అధిపతి శాంటానందా పురోహిత,అనంతగిరి జిల్లా వి ఎచ్ పి. ప్రధాన కార్యదర్శి శ్రీ లతారెడ్డి పేర్కొన్నారు. నారాయణపేట పట్టణంలో సెప్టెంబర్ 22 నుంచి 90 రోజులుగా శ్రీమదగేవద్గీత ప్రవచనపారాయణ నిరాటంకంగా జరిగింది. ముగింపు సభకు పీఠాధిపతులు పాల్గొని ప్రవ చనం చేశారు. భగవద్గీత పారాయణం జీవన మార్గం అని అది తెలుసు కుంటే జీవనం సవ్యంగా సాగుతుందని అన్నారు. నిర్వహణ కమిటీ అధ్యక్ష కన్వీనర్లు. దేవీ నవరాత్రుల ఉత్సవాల సందరరేగా సెప్టెంబర్ 22 నుండి నారాయణపేట మహంకాళి మందిరంలో ప్రముఖ ప్రవచనకర్త దామరగిద్ద రవీంద్రనాథ్ పారాయణాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం నారాయణపేట మహంకాళి గణేష్ సభ కమిటీ, వంశీ యువత అసోసియేషన్ గోపాలపేట సంయుక్త నిర్వహణలో ప్రారంభించబడి విజయవంతంగా ముగించుకొని ముగింపు సభను బ్రహ్మాండంగా ఒక పెద్ద ఆధ్యాత్మిక మహాసభగ నిర్వహిం పబడింది. ఈ సభకు పక్షిమద్ది విరక్త మఠం నేరేడుగా యొక్క పీఠాధిపతి శ్రీ శ్రీ పంచమ సిద్ధ లింగస్వామి, శక్తిపీఠం వ్యవస్థాపకు లు శ్రీశ్రీశ్రీ ఊటుకూరు శాంతానంద్ పురోహిత్ మహారాజ్ ఆశ ప్రసంగములతో పాటు విశ్వహిందూ పరిషత్ అనంతగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి ఉత్తేజ పూరిత ప్రసంగంతో, పాలమూరు స్వరలహరి కల్చరల్ అకా డమీ వారి కీర్తనలతో పాటు స్థానిక గాన ఘంటసాల కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు శ్రీ బాలాజీ గౌడ్ భక్తి పాటలు 90 రోజుల కార్యక్ర మంతో పాటు ఈరోజు కూడా భక్తులను ఆధ్యాత్మిక సముద్రంలో ఊకలా డించింది. తిరుమల తిరుపతి దేవస్థా నము ప్రచారకర్త శ్రీ ధన్వాడ శ్రీశైలం పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో దాదాపు 1000 మంది భగవత్ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈప్రత్యేక కార్యక్రమంలో విశ్వమాన మానవత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి కే జయచంద్ర మోహన్, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ డమే కాకుండా భక్తులకు ఆరోగ్యమే మహాభాగ్యం అని మహా సంపదమై ఆరోగ్య చిట్కాలను కూడా తమ ఉపన్యాసాలలో మరి భగవద్గీతలోని అన్నింటికీ సమాధానం దొరుకు తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జేష' కార్యకర్త శ్రీ జీకే అన్నతో పాటు పరివార సభ్యులు,చెన్న కేశవ్ యాదవ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతానంద్ పురోహిత, నేరేడుగా పక్షి మాద్రి విరక్తి మట్ పీఠాధిపతి శ్రీ లింగేశ్వర స్వామి రోజుల పారాయణం గావించిన దామరగిద్ద రవీంద్రనాథ్‌ను వారి ప్రావీణ్యతను ప్రశంసించి శాలువాలతో పూల మాలలతో సన్మానించి సత్కరించారు. ఇటీవల పదోన్నతి ద్వారా కేంద్ర ప్రభుత్వం నియమింప రఘువీర్ యాదవ్‌ను కూడా కమిటీ గురువు ప్రత్యేకంగా సన్మానించారు. ఆ తదుపరి భగవత్ భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.



## ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**గద్వాల టౌన్ డిసెంబర్26 జనంసాక్షి :** ధరూర్ మండల కేంద్రంలోని క్రిస్మస్ పండుగ సందర్భంగా డివై రామన్న ఆధ్వర్యంలో జరిగిన క్రీస్టమస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకలలో మండల ప్రజా ప్రతినిధులను,కాలనీ వాసులను,యువకులను కలుపుకొని డివై రామన్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేతో కేక్ కటింగ్ చేయించి ఘనంగా క్రిస్మస్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శనీయమని, ప్రేమ,జాలి కరుణ,ప్రతి ఒక్కరిపై చూపించాలని ఏసుక్రీస్తు బోధించినట్లు పేర్కొన్నారు. క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించాలని,క్రైస్తవ సోదరి సోదరీమణులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ సర్పంచ్ డివై విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గట్టు మాజీ ఎంపీపీ విజయ్,కేటి దొడ్డి మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,సంఘాల నరసింహులు,జెడ్పిటిసి కరణ కర్రెన్న ఎంపీటీసీ దవులన్న విలేకర్ శ్యామ్, గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మరింత మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 26 (జనం సాక్షి)**




జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కానారేన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన 2025 సంవత్సరంలో జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవల విషయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన పనితీరును ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగడం వల్లే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు బాధ్యతతో పని చేశారని తెలిపారు. ఇదే సూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన,వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి,జాప్యం లేకుండా విచారణ పూర్తి చేయాలని, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో విసబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయా లని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.మండల



కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని,మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా డిసెంబర్ 31, జనవరి 1 సందరరేగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కఠిన చర్యలు అమలు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరం జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టంగా సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్, డీఎస్పీ మొగిలయ్య,గద్వాల, అలంపూర్,శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను,రవిబాబు,టాటా బాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.



# మట్టి రోడ్లు కోసం ప్రొసిడింగ్ పత్రాల అందజేత

**మల్దకల్ డిసెంబర్ 26 (జనంసాక్షి)**
గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మల్దకల్ మండల గ్రామపంచాయతీలో గెలుపొందిన సర్పంచులకు ఉపసర్పంచ్‌లకు వార్డు మెంబర్లులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, ఉపసర్పంచ్‌లకు,వార్డ్ మెంబర్స్ మెమొంటో,శాలువా కప్పి, ప్రొసీడింగ్స్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి గ్రామ పంచాయతీలు అభివృద్ధి కొరకు ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా 2 కోట్లు 51 లక్షలు రూపాయలు కేటాయించారు. మల్దకల్ మండలం పరిధిలోని ఎస్‌డిఎఫ్, ద్వారా గ్రామ పంచాయతీలు 38 లక్షలు రూపాయలు నిధుల మంజూరు కాగా అమరవాయి-3 లక్షలు, బిజ్వారం 4 లక్షలు, చర్లగార్లపాడు 2 లక్షలు, దాసరిపల్లి 3 లక్షలు కుర్తిరావులచెరువు 3 లక్షలు, మేకలసోంపల్లి 2 లక్షలు, నీలిపల్లి 3 లక్షలు, పెద్ద తాండ 3 లక్షలు, శేషంపల్లి 2 లక్షలు, తాటికుంట3 లక్షలు, ఉలిగేపల్లి 3 లక్షలు, మొత్తం 31 లక్షల మంజూరు కాగాఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రతిఒక్కరూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి వైపుగా అడుగులు వేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి స్పెషల్ డెవలప్మెంట్ ద్వారా ప్రత్యేక నిధుల ద్వారా రైతులు పొలాలకు వెళ్లి మట్టి రోడ్లను కేటాయించడం జరిగింది. ప్రతి గ్రామ పంచాయతీకి మూడు లక్షలు నుంచి రూ.5లక్షల చొప్పున కేటాయించడం జరిగిందని తెలిపారు. మాజీ ప్రజాప్రతినిధులు, రాజారెడ్డి,సత్య రెడ్డి,తిమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాటర్ పోలోకు ఎమ్.ఎ రెహమాన్ ఎంపిక



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 26 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్లోకాస్ శ్రీ వాణి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ అదిలాబాద్‌లో జరిగిన వాటర్ పోలో ఎంపికలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఆదిలాబాద్‌లో నిర్వహించిన 10వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ రాష్ట్ర స్థాయి 2025 ఈతల పోటీలు వాటర్ పోలో ఎంపికలలో ఎంపికైన క్రీడాకారులందరూ ఈనెల 27,28,29 తేదీలలో హైదరాబాద్, గచ్చిబౌలిలోని అక్వేటిక్ కాంప్లెక్స్, బాలయోగి స్టేడియం లో జరగబోయే జాతీయ స్థాయి 36వ సౌత్ జోన్ అక్విటిక్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పాల్గొంటారని తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జీ. ఉమేష్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలో బాలల విభాగం నుండి అబ్దుర్ రెహమాన్ సిద్దిఖ్, బాలికల విభాగం నుండి ఆలియా ఫాతిమా ఎంపికైనట్టు జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్, పిడి శేషు కుమార్ తెలిపారు. స్విమ్మర్స్ కు అభినందనలు తెలియజేసిన సంగారెడ్డిజిల్లా డివైఎస్ఓ ఖాసిమ్ బేగ్.

# ప్రవళికను అత్యాచారం చేసి చంపిన నిందితులను ఎన్కౌంటర్ చేయాలి



**మహమ్మదాబాద్/గండీడ్, డిసెంబర్ 26 జనంసాక్షి :** రాష్ట్రంలో జరుగుతున్న దళిత మహిళ అత్యాచారాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వాయిస్తుంది. శుక్రవారం నాడు దేశాయపల్లి గేట్ చౌరస్తాలో మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం వేముల గ్రామంలో 18 సంవత్సరాల దళిత అమ్మాయిపై జరిగిన హత్య ఘటనపై దళిత సంఘాల నాయకులు ప్రభుత్వంపై మండిపడ్డారు. మహమ్మదాబాద్ గండేడ్ మండల దళిత సంఘాలు నాయకులు మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం వేముల గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన మాల ప్రవళిక అనే అమ్మాయిని ఈనెల17 తేదీన రాత్రి సమయంలో గ్రామంలో ఉన్నటువంటి రైతు వేదిక దగ్గర అమ్మాయిని రేప్ చేసి చంపడం చాలా దుర్మార్గం. ఈఅత్యా చారానికి పాల్పడిన నలుగురు నిందితులను బహిరంగ ఎన్కౌంటర్ చేయాలని అదేవిధంగా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అగ్రకులాలకు ఒక న్యాయం దళితులకు ఒక న్యాయమా అని పలువురు నాయకులు ప్రశ్నించారు. సమాజంలో దళిత మహిళలపై అత్యాచారాలు చేసి చంపిన కూడా ఇప్పటికీ 10 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం వారిని శిక్షించకపోవడం చాలా దురదృష్టం ఎంతవరకు సమంజసమని డిమాండ్ చేస్తున్నారు. నిందితులను ఎన్కౌంటర్ చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని చాలామంది నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి గండీడ్ మండల మాజీ జెడ్పీటీసీ జంగాళ్ల వెంకటయ్య, పరిగి నియోజకవర్గ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, మహమ్మదాబాద్ మాజీ ఎంపిటిసి వేణుగౌడ్, రంగారెడ్డి పల్లి మాజీ ఎంపిటిసి కిష్టయ్య, జూలపల్లి మాజీ సర్పంచ్ ఎం.రామచంద్రయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గాధిర్యాల్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- దళిత మహిళల అత్యాచార్యులపై కఠినంగా శిక్షించాలి**



రాష్ట్రంలో జరుగుతున్న దళిత మహిళల అత్యాచార్యులకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి. రాష్ట్రంలో మహిళలకు రక్ష ణ లేకుండా పోయింది. ప్రవళికను అత్యాచారం చేసి చంపిన దుండగులను.వెంబడే ఉరి తీయాలి.

**- బుడుగ జంగం.ఎం మానెమ్మ.**

**ఎన్కౌంటర్ చేయాలి**

**- అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు జి చంద్రయ్య.గాధిర్యాల్ గ్రామం.**



రెడ్డిల మహిళలకు ఒక న్యాయమా. దళిత మహిళలకు మరొక్క న్యాయమా. గత ప్రభుత్వంలో రెడ్డి కులానికి చెందిన ప్రియాంక రెడ్డి అనే మహిళపై కొందరు దుండగులు అత్యాచా రానికి పాల్పడి అమ్మాయిని రేప్ చేసి చంపేస్తే ఆ చావుకు కారణం అయిన వారిని అప్పటి ప్రభు త్వంలో ఎన్కౌంటర్ చేశారు. దళిత మహిళల చావుకు కారణమైన వారిని వెంబడే ఉరి తీయాలి.

**ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదు**



రాష్ట్రంలో జరుగుతున్న మహిళల హత్య చర్యలకు పాల్పడుతున్న గ్యాంగ్ రేపిస్టులను కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం స్పందించి వెంబడే చర్యలు తీసుకోవాలి.

**- శ్రీనివాసులు.జంగం రెడ్డిపల్లి గ్రామం.**



# కేవల్ కిషన్ స్ఫూర్తితో ఉద్యమాలు చేస్తాం

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 26 (జనం సాక్షి)**
కమ్యూనిస్టు యోధుడు తొలి తరం కమ్యూనిస్ట్ నేత కామ్రేడ్ కేవల్ కిషన్ స్ఫూర్తితో జిల్లాలో ఉద్యమాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి కేకే భవన్‌లో నిర్వహించిన 65 వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వెనుకబడిన మెదక్ జిల్లా బాగుకోసం తెలంగాణ సాయుధపోరాటం జరిగిన నాటి కాలంలో భూస్వాములకు, జమీందారులకు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా నిలబడి నికరంగా పోరాడిన యోధుడు , కేవల్ కిషన్ అన్నారు.1922 మే 10న చిన్నశంకరంపేట మండలం తుర్కల మాందాపూర్ గ్రామంలో కేవల్ నారాయణ-మున్నాభాయి దంపతులకు జన్మించిన కేవల్ కిషన్ చిన్న తనంలో మెదక్ లోనే ఉంటూ విద్యాభ్యాసం చేశారు. ఉన్నత చదువులకై హైదరాబాద్కు వెళ్ళి అక్కడ చదువుతున్న రోజుల్లోనే కమ్యూనిస్టు ఉద్యమకారులతో పరిచయాలు అయ్యాయి. డిగ్రీలో టాపర్గా నిలిచి తహశీల్దార్ ఉద్యోగం వచ్చినా వదిలి తన ప్రయాణాన్ని ప్రజా ఉద్యమాల వైపు మళ్ళించారు. మెదక్ కేంద్రంగా దానికి అనుకోని ఉన్న నేటి చిన్నశంకరంపేట, మెదక్, రామాయంపేట మండలాలలో ఉద్యమాన్ని నడిపిన యోధుడు. భూపోరాటాలకు ఊపిరి ఊది భూములను స్వాధీనం చేసుకోవాలని పేదలకు పిలుపునిచ్చి గ్రామగ్రామాన చైతన్యం రగిలించిన పోరాట నేత కా॥ కేవల్ కిషన్. దళితులు, కూలీనాలి చేసుకునే వారిని చేరదీసి సామాజిక వివక్షకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన మహనీయుడు. తన వాటాగా వచ్చిన స్వంత ఆస్థి 200 ఎకరాల భూమిని పేదలకు పంచిన అమరజీవి, త్యాగశీలి కా? కేవల్ కిషన్ నేడు మెదక్ ని డిగ్రీకాలేజ్ మరియు అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఈ భూమిలోనే నిర్మించబడి ఉన్నవి. మెదక్ అసెంబ్లీ స్థానాకి పోటీ చేసి స్వల్పతేడాతో ఓడిపోవడం జరిగింది. అయినప్పటికి తన చివరి రక్తం బొట్టువరకు ప్రజల సేవలోనే గడిపిన కేవల్ కిషన్ 1960 డిసెంబర్ 26న చిన్న శంకరంపేట మండలం పోలంపల్లి దగ్గర రాత్రి 11:30గం.లకు రోడ్డు ప్రమాధంలో మరణించారు. కేవల్ కిషన్ రోడ్డు ప్రమాధంలో మరణించాడా? లేకా భూస్వాముల కుట్రలకు బలయ్యాడా? అని నేటికి ప్రజలకు తెలుసుకోలేని సమస్యగానే పాలకులు మిగిలించారు. కేవల్ కిషన్ నడిచిన దారిలో, ఆ మహనీయుడు వదిలిన కర్తవ్యాలను నిర్వర్తించే భాధ్యతను ముందుకు తీసుకెళ్తూ ఆయన ఆశయ సాధనకు అంకితమవుదామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర నాయకులు మల్లి కార్జున్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మల్లేశం, సాయిలు, మాణిక్,రాజయ్య,నాయకులు పాండు రంగారెడ్డి, ప్రవీన్, యాదగిరి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు..

# 252 జీవోను తక్షణమే సవరించాలి

## నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ చేయాలి

**జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (%ఖఔజీ-న%-143) చందునాయక్**



**ఉప్పునుంతల డిసెంబర్ 26 జనంసాక్షి :**
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్. చందునాయక్ ప్రకటనలో డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఈ జీఓ అమలవుతుండటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు హక్కుగా అందించాల్సిన అక్రిడేషన్ కార్డుల్లో కోత విధించడం తగదని, గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అక్రిడేషన్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌కు సంబంధించిన స్పష్టమైన గైడ్లైన్స్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. కొత్త జీఓ ప్రకారం అన్ని మండలాలకు, అన్ని పత్రికలకు అక్రిడేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేదని, రూరల్ సెంటర్ల పేరుతో పనిచేస్తున్న అనేక మంది ఫీల్డ్ జర్నలిస్టులు అక్రిడేషన్‌కు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో ఒక పత్రికకు రెండు, మూడు కార్డులకు మించి అక్రిడేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి 252 జీవోలో లేదని ఇది తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 252 జీఓ జర్నలిస్టుల్లో గందరగోళం, ఆందోళనను సృష్టించిందని, జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న ఈ జీఓను ప్రభుత్వం పునఃసమీక్షించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగానికి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు పట్టుకొమ్మలుగా పనిచేస్తున్నారని అలాంటి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు నిబంధనలు కఠిన తరం చేస్తూ కోతలు విధించే విధంగా ప్రభుత్వం జీవో తీసుకురావడం బాధాకరమన్నారు. డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల విస్తరణతో జర్నలిజం స్వరూపమే మారిపోయిందని, డెస్క్ జర్నలిస్టులు కూడా ఫీల్డ్‌లో పనిచేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ నేపథ్యంలో డెస్క్-ఫీల్డ్ అనే భేదాన్ని కొనసాగించడం సరికాదన్నారు.వేజ్ బోర్డులు లేకపోవడం, కార్మిక చట్టాలు అమలు కాకపోవడం వల్ల జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, నెల తిరిగినా జీతాలు అందని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిం చాల్సిన ప్రభుత్వం అక్రిడేషన్ పేరుతో కోతలు విధించడం అత్యంత అన్యాయమని విమర్శించారు.అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వమే జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చందునాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# నందారంలో నట్టల నివారణ మందులు పంపిణీ

**హుస్నాబాద్ డిసెంబర్ 26 జనం సాక్షి:**
అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో మొదటి విడత ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల పశు వైద్యాధికారి సుకన్య ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు గ్రామ సర్పంచ్ సుగుర్తి శ్రీలత, బాలరాజు గారు, ఉప సర్పంచ్ లింగాల కనుకయ్య గారు శుక్రవారం నట్టల మందు వేశారు. ప్రజాపాలన ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ లక్షలాది గొర్రెలకు, మేకలకు ఉచితంగా నట్టల మందు పంపిణీ చేస్తోందన్నారు. ఈ మందు వల్ల గొర్రెలు, మేకలలో ఉన్న పురుగులు చనిపోయి వాటి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ బాలరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బట్టర్ ఫ్లై లైట్స్ ప్రారంభం

**జడ్చర్ల, డిసెంబర్ 26 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కల్వకుర్తి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై లైట్స్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత శుక్రవారం కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య చౌహన్, సతీష్, కుమ్మరి రాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి, కోడుగల్ సర్పంచ్ సాయి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనంత కిషన్, మున్సిపల్ ఎలక్ట్రీషియన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు మెదక్ కబడ్డీ జట్టు

**మెదక్, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలకు మెదక్ జిల్లా క్రీడాకారులు 26, 27,28, వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలకు మెదక్ జిల్లా స్థాయిలో పాల్గొని రాష్ట్ర స్థాయికి 12 మంది సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొంటున్నారని మెదక్ జిల్లా అధ్యక్షుడు బసవరాజ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కేసముద్రం రెండవ రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా మూడో స్థానం సాధించిందని ఈసారి కూడా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కోచ్ నర్సింలు,యాకస్వామి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## యాచక వృద్ధుడు మృతి



**పాపన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని ఓ (73) సంవత్సరాల యాచక వృద్ధుడు మృతి చెందిన సంఘటన శు క్రవారం వెలుగు చూసింది. మృతుడి శరీరంపై నీలం రంగు చొక్క ధరించి,తెల్లని గడ్డం కలిగి ఉన్నాడని,మృతుడి ని గుర్తించిన సంబంధీకులు పాపన్నపేట ఎస్ఐ చరవాణి నెంబర్ 87126579 20 కి సంప్రదించాలన్నారు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్.

## అయినపూర్ వార్డు మెంబర్ ఆత్మహత్య



**కొమురవెల్లి (జనం సాక్షి) డిసెంబర్ 26:** కొమురవెల్లి మండలంలోని అయినపూర్ గ్రామానికి చెందిన దండు బాను చందర్( 27)అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాట్టు సమాచారం. బాను చందర్ ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికల్లో గ్రామ 11వ వార్డు సభ్యుల సహకారంతో మెంబర్ గెలుపొంది కొద్ది రోజులు గడవక ముందే ఇలా ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు మాత్రం గ్రామానికి చెందిన ఒక మహిళతో వివాహేతర సంబంధం ఉందని, తను పెట్టిన ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నట్టు అందుకే ఆ మహిళ ఇంటి ముందు శవాన్ని వేసి నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎదిగిన కొడుకు ఇలా అర్ధాంతరంగా ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం చెందుతున్నారు.

## వజ్రం ప్రాజెక్ట్‌ను సందర్శించిన.." సింగర్ మంగ్లీ"..!

**న్యాల్ కల్, డిసెంబర్ 26, (జనం సాక్షి) :**



తెలంగాణ యాస, భాషతో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ జానపద గాయకురాలు మంగ్లీ శుక్రవారం హైదరాబాదులోని.."వజ్రం ప్రాజెక్టు"ను సందర్శించారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, చీకుర్తి గ్రామానికి చెందిన వజ్రం ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. చీకూర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభ్యున్నతికి ప్రాజెక్టు ఆధ్వర్యంలో కొనసాగిన పనులను త్వరలో పరిశీలించనున్నట్టు మంగ్లీ పేర్కొన్నారు. వజ్రం ప్రాజెక్టు ద్వారా కొనసాగుతున్న పలుసేవా కార్యక్రమాలను జనరల్ మేనేజర్ వివరించారు.

# బిజెపి పోరాటంతోనే అమీన్ పూర్ డివిజన్లు పెంపు



**సంగారెడ్డి, డిసెంబర్ 26( జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ పోరాటంతోనే డివిజన్లను పెంచారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ అన్నారు. శుక్రవారం సమావేశంలో మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ పోరాటంతోనే అమీన్పూర్ మున్సిపాలిటీలో డివిజన్లు పెంచాలని అన్నారు. జిహెచ్ఎంసి విభజనపై ప్రభుత్వం తుది రూపం ఇచ్చినట్లు తెలిసిందన్నారు. గతంలో అమీన్పూర్ మున్సిపాలిటీతో పాటు ఇతర డివిజన్లను నోటిఫికేషన్ ఇస్తూ అనేక లోటుపాట్లతో నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. అమీన్ పూర్ లో 1,20 వెల ఓట్లు ఉన్నపటికీ గతంలో కేవలం 2 డివిజన్లు ప్రకటించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ చొరవ తీసుకొని 4 డివిజన్లో ఏర్పాటు చేయాలని అలాగే బీరంగూడ ను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేయాలని, అన్ని డివిజన్ల ను కలిపి అమీన్ పూర్ లో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు బిజెపి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. బిజెపి ఆందోళన చేయడంతోనే ప్రభుత్వం స్పందించి అమీన్ పూర్ లో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసిందని అదెల్లి రవీందర్ అన్నారు.



# కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేరిన కాంగ్రెస్ నాయకులు**

**జడ్చర్ల, డిసెంబర్ 26 (జనంసాక్షి):** నవాబుపేట మండలం వెంకటేశ్వర తండాకు చెందిన సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సిద్ధిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు గ్రామస్తులందరూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన బాబు నాయక్, ప్రస్తుత కాంగ్రెస్ ఉపసర్పంచ్ తావూరియా, 6 మంది వార్డు సభ్యులు పార్టీ మారారు. వెంకటేశ్వర తండా సర్పంచ్ సేవ్యా నాయక్, కొల్లూరు మాజీ సర్పంచ్ రాజు, నాయకులు చందర్ నాయక్ నేత ృత్వంలో రెండు బస్సుల్లో గ్రామస్తులు ఎర్రవల్లి నివాసానికి తరలివెళ్లారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, పార్టీ నాయక త్వంపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు చేరిన నాయకులు తెలిపారు. స్థానిక నాయకత్వం, కేసీఆర్ విజన్ పట్ల గౌరవంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భారీ చేరికతో నియోజక వర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుగు ప్రయాణంలో .. నదిలోకి వెళ్లి

**పాపన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** మంజీరా నదిలో మునిగి ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన మెదక్ జిల్లా



ఏడుపాయలలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. అందొల్ మండల పరిధి లోని మాన్సాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ (16) స్నేహితులతో కలిసి మెదక్ చర్చ్ కు వెళ్లి తిరుగు ప్రయాణంలో వనదుర్గా ప్రాజెక్టు రెండవ వంతెన వద్ద ఈత కొట్టేందుకు సరదాగా మిత్రులతో కలిసి స్నానం చేస్తుండగా ప్రమాద వశాత్తూ నీటిలో మునిగి పోతుండడంతో అక్కడే ఉన్న స్నేహితులు గమనించి ప్రసాద్ ను కాపాడేందుకు వెళ్ళిన మరో స్నేహితుడు నీటిలో మునిగి పోతుండడంతో అక్కడే ఉన్న మత్స్యకారుడు గమనించి ఒకరిని కాపాడగా ప్రసాద్ నీటి లో మునిగిపోయాడు. దీంతో తోటి స్నేహితులు దిగులుతో పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేశారు.

# అత్నూర్ గ్రామ ప్రశాంతతకు అండగా ఉంటాం

**సీఐ, ఎస్ఐలను సన్మానించిన అత్నూర్ యువత**



**న్యాల్ కల్, డిసెంబర్ 26, (జనం సాక్షి) :** గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జనసంచార ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులకు పూర్తిగా సహకరిస్తామని మండలంలోని అత్నూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు భరోసా కల్పించారు. శుక్రవారం హద్దునూర్ లోని సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్ లను స్వయంగా కలిసి ఇరువురిని మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించిన సర్పంచ్ అర్చన పాటిల్ మద్దతుదారులు ఠాణాలో సత్కరించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్టీలకు అతీతంగా యువత పోలీసులకు పూర్తిగా సహకారం అందించాలని సీఐ, ఎస్ఐలు కోరారు. కార్యక్రమంలో యాదవరావు పాటిల్, అశోక్ పాటిల్, నందుగౌడ్, బసవయ్య స్వామిలు హాజరయ్యారు.

# పిహెచ్‌సిలో కలెక్టర్ తనిఖీలు

పాపన్నపేట, డిసెంబర్ 26 (జనంసాక్షి) :



పాపన్నపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్త పరీక్షల గది,మందులను పరిశీలించారు.రోజూ వారీ రోగుల,ప్రసవాల సంఖ్య,లక్ష్యం,సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బంది కి ఆదేశించారు. రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని సిబ్బంది కి సూచించారు. టేక్మాల్ మండల లోని ఓ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల తీరు సరిగా లేదని,అందువలన పాపన్నపేట కు వచ్చినట్లు రోగులు కలెక్టర్ కు తెలిపారు. జిల్లాలో పెద్ద మండలం పాపన్నపేట కాగా పక్క మండలం రోగులు సైతం ఇక్కడికి రావడంతో అక్కడి వైద్య సిబ్బంది పని తీరు ఏ విధంగా ఉందో తెలుస్తుంది.! జిల్లాలో కలెక్టర్ రాహుల్ రాజ్ సైతం పలుమార్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తున్న .. సిబ్బంది బాధ్యతతో వైద్య సేవలు ప్రజలకు అందిస్తే బాగుంటుందని రోగులు కోరుతున్నారు.